# నిజం చెప్తాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 20-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 08 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఫోన్ ట్యాపింగ్ కేసు...

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు ఈరోజు స్టే విధించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోర్టు స్పష్టం చేసింది.తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు

### ఫఖార్ జమాన్‌కు గాయం...

దాదాపు 8 ఏళ్ల తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. ఈ రోజు ఈ ఐసీసీ మెగా ఈవెంట్‌కు తెరలేచింది. పాకిస్థాన్ లోని కరాచీ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ తలపడుతున్నాయి. అయితే, టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్ కు మొదటి ఓవర్ లోనే భారీ షాక్ తగిలింది.ఫీల్డింగ్ చేస్తూ పాకిస్థాన్ స్టార్ ప్లేయర్ ఫఖార్

## అజ్ఞాతంలో ఉన్న కేసీఆర్‌కు అభివృద్ధి ఎలా కనిపిస్తుంది

- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా
- కేసీఆర్ సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న కె. చంద్రశేఖర రావుకు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎలా కనిపిస్తుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఆయన సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకు రాలేదని విమర్శించారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూ భారతి బిల్లు, మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కేసీఆర్ హాజరు కాలేదని మండిపడ్డారు.తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కూడా కేసీఆర్ రాలేదని గుర్తు చేశారు. మేం ఏదైనా తప్పులు చేస్తే ఎత్తి చూపాలని ప్రజలు కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ప్రజాతీర్పును గౌరవించింది లేదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల కాలంలో తెలంగాణలో తిరోగమనంలోకి ఎలా వెళ్లిందో తెలుస్తుందనే రావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ సమాజం ఆయనను క్షమించదని అన్నారు.

## త్వరలో పీఎం కిసాన్ 19వ విడత నిధుల విడుదల...

- ఫిబ్రవరి 24న విడుదల కానున్న పీఎం కిసాన్ నిధులు
- రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున నిధుల జమ
- 19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద అందించే పీఎం కిసాన్ పథకం 19వ విడత నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఫిబ్రవరి 24న రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. బీహార్‌లోని భాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిధులను విడుదల చేయనున్నారు.19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

### అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

- తెలంగాణ ప్రజల కోసం బీఆర్ఎస్ మాత్రమే పోరాడగలదు
- తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసన్న కేసీఆర్
- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం
- పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకోవడానికి పోరాటం
- మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు



హైదరాబాద్,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వారి కోసం మన పార్టీ మాత్రమే పోరాడగలదని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గురించి, ప్రజల గురించి బీఆర్ఎస్ మాత్రమే ఆలోచించగలదని అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకోవడానికి పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ వివరించారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం, అధికారంలోకి వచ్చాక తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని కూడా వివరించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు.

## నిబంధనలకు లోబడి పనిచేయాలి

### ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని హెచ్చరిక



హైదరాబాద్,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) ఐఏఎస్ లు, ఐపీఎస్ లు పబ్లిక్ సర్వెంట్లు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హితవు పలికారు. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పారని నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే మాజీ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. తాము కూడా ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని ఈటల చెప్పారు. రూల్స్ కు విరుద్ధంగా, ప్రతిపక్ష నేతలను వేధింపులకు గురిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అధికారుల పేర్లను అందులో రాసుకుంటున్నామని తెలిపారు.సమయం వచ్చినపుడు లెక్కలతో బయటపెట్టి ఫలితం అనుభవించేలా చేస్తామని ఈటల పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం వరంగల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల ఈ వ్యాఖ్యలు చేశారు. బాస్‌ల ఆదేశాల ప్రకారం కాకుండా, చట్టప్రకారం నడుచుకోవాలని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ఈటల సూచించారు.

## ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...

- ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం
- నూతన సీఎం ఎవరంటూ కొనసాగిన ఉత్కంఠ
రేఖా గుప్తా సీఎంగా ఏకగ్రీవ నిర్ణయం
- డిప్యూటీ సీఎంగా పర్వేశ్ వర్మ...
- స్పీకర్ గా విజయేంద్ర గుప్తా!



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు.

## మాకు అధికారమే పరమావధి కాదు

- బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవంగా నిర్వహిస్తాం
- ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు తెలంగాణ పురిటిగడ్డ
- తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన తమకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఆధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవంగా నిర్వహించాలని తమ పార్టీ నిర్ణయించిందని వెల్లడించారు.ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ మన తెలంగాణ అని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి పార్టీ సమావేశంలో గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని ఆయన తెలిపారు.తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే తమ పార్టీకి ముఖ్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని నేటి సమావేశంలో నిర్ణయించామని అన్నారు. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు.

## ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)పై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు నేడు సమీక్ష నిర్వహించారు.అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశమివ్వాలని నిర్ణయించింది. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద చెల్లింపులు జరిపి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## జగన్ పై నల్లపాడు పీఎస్ లో కేసు నమోదు

- గుంటూరు మిర్చి యార్డులో జగన్ పర్యటన
- ఎమ్మెల్సీ కోడ్ ఉన్నా పర్యటనకు వచ్చారంటూ కేసు
- మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు నమోదు చేసిన పోలీసులు



వైసీపీ అధినేత జగన్ ఇవాళ గుంటూరు మిర్చి యార్డులో పర్యటించడంపై కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, పర్యటనకు రావొద్దని ఈసీ, జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ... జగన్ మిర్చి యార్డు పర్యటనకు వచ్చారు. ఈ నేపథ్యంలో, ఆయనపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈసీ, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు బేఖాతరు చేస్తూ మిర్చి యార్డులో కార్యక్రమం నిర్వహించారంటూ... జగన్, అంబటి రాంబాబు, కొడాలి నాని, లేళ్ల అప్పిరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నందిగం సురేశ్ తదితరులపై కేసు నమోదు చేశారు.

## టీటీడీ సేవలను సరళీకృతం చేస్తాం

- శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు
- దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామన్న లోకేశ్
- టీటీడీ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్య



అమరావతి,ఫిబ్రవరి19,(నిజం చెపుతాం) తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి రోజు 60 వేలకు పైగా భక్తులు వస్తున్న సంగతి తెలిసిందే. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండటంతో దర్శనానికి సంబంధించి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. క్యూ కాంప్లెక్స్ లలో గంటల తరబడి భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులను సరళీకృతం చేస్తామని తెలిపారు. టీటీడీ ఆన్ లైన్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని... భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో రెండో రోజు కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి





తంగళ్లపల్లి, ఫిబ్రవరి19, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిబద్ధతలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చిన జిల్లా ఇన్చార్జ్ ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ , కేకే మహేందర్ రెడ్డి. మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు.

## కిష్టంపేట లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



చందుర్తి ఫిబ్రవరి 19(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను బుధవారం అరే క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్బంగా అరే సంక్షేమ సంఘం అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో అరే క్షత్రియ సంఘ అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అంబిరి నందయ్య, గౌరవ అధ్యక్షులు మాంజటి గోపాల్, కుల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు

## అనపర్తి నియోజకవర్గం మాజీ ఎంపీ హర్ష కుమార్ ప్రెస్ మీట్..



అనపర్తి, నిజం చెప్తాం న్యూస్, ఫిబ్రవరి 19: తూర్పుగోదావరి జిల్లా %ఇూాఖౌజీ% అనపర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ లో మాజీ ఎంపీ హర్ష కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన తనయుడు జీవి సుందర్కు గెలుపవకాశాలు మెండుగా ఉన్నాయని మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనపర్తి వచ్చిన హర్ష కుమార్, అనపర్తి ప్రెస్ క్లబ్లో పాత్రికేయులతో మాట్లాడారు... పట్టభద్రులు తమ సమస్యలను పరిష్కరించే వారి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తన తనయుడు జీవి సుందర్ ను గెలిపిస్తే ప్రతి పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్సీ కంపెనీలను సమన్వయపరచుకుంటూ నిరుద్యోగుల కోసం ఉద్యోగ కల్పనకు కృషి చేస్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పన కోసం వ్యాపారాలు ప్రారంభించుకునేందుకు రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తారన్నారు. నిరుద్యోగుల గొంతుకే తన తనుయుడు సుందర్ గొంతుగా మారి వారి సమస్యలపై పోరాటం చేస్తారన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనయుడికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ 395 వ జయంతి

మచిలీపట్నం,ఫిబ్రవరి19,కృష్ణా బ్యూరో మచిలీపట్నం లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో శివాజీ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయోధ్య రామచంద్ర రావు మాట్లాడుతూ మరాఠా యోధుడు శివాజీ మహారాజ్ గొప్పతనం వెలకట్ట లేనిదని కొనియాడారు. మహారాష్ట్రలో జన్మించినా భారత ఖండానికే ఆదర్శ ప్రాయుడని ప్రశంసించారు. ఆనాడు మొఘలాయులు హిందూ దేశంపై దురాక్రమణ చేస్తున్నప్పుడు వారి క్రూరత్వాన్ని ఎదురించి,తరిమి కొట్టిన వీర పురుషుడని అన్నారు. వందల సంవత్స రాలు గడిచినా నేటికీ శివాజీ వీరత్వాన్ని గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన గొప్పతనం ఏమిటో మనం అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. చిన్నతనం నుండే శివాజీ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తప్పకుండా తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్,హేమంత్ భవానీ శంకర్,అన్నం అవినాష్,నాయుడు దుర్గారావు,వీరమల్లు అభినందన,మాదిరెడ్డి వెంకట సతీష్,తదితరులు పాల్గొన్నారు. తొలత శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# మండలంలోని వివిధ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 19(నిజం న్యూస్): చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంతో పాటు ఏన్గల్, మల్యాల, గుడి పేట, జోగాపూర్, కిష్టంపేట, గ్రామంలో అరే క్షత్రియ సంక్షేమ సంఘం, అలాగే బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు, చత్రపతి శివాజీ విగ్రహం వద్దకు భారీ ఎత్తున ర్యాలీ తో వచ్చి అరే క్షత్రియ సంఘం వారు చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మరాఠాల స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, మంచితనం ధర్మస్థాపనకై అతను చేసిన పోరాడం ఎంతో మందికి ఆదర్శం. అయన క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మించారు. మొఘల్స్ కు వ్యతిరేకంగా పోరాడురు,భారత జాతి వీరత్వానికి ప్రతీక, భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, యువతరానికి తరతరాలకు పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి అని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, ఫోన్చెట్టి రాకేష్, సిరం తిరుపతి హనుమయ్యా చారి, మల్లేశం, నరేష్,సతీష్, మహేందర్ అలాగే కుల సభ్యులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





# ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా

**- దళారులను ఆశ్రయించవద్దు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం)ఈ విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.జిల్లా ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక



వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545-233525 కు కాల్ చేసి తెలపవచ్చని చెప్పారు. నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115 కి వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అతనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, పంచాయతీ సెక్రటరీలతో వెబ్ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలకు ముందుగా ఎంపిక చేయబడిన 15 గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులందరినీ సమావేశానికి పిలిపించి కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారికే పథకం వర్తిస్తుందని, ఇదివరకే సగం నిర్మించిన వారికి వర్తించదని తెలియజేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇల్లు ప్రారంభించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, తాసిల్దార్లు సైతం ఇసుక విషయంలో వారికి దగ్గర్లో ఉన్న రీచ్ నుంచి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇల్లు ప్రారంభమైన మొదటి రోజు సైట్ నుంచి పంచాయతీ కార్యదర్శులు ఆప్ లో ఫోటోలు అప్లోడ్ చేయాలని చెప్పారు. ఇంటి నిర్మాణాన్ని బట్టి విడతల వారీగా నగదు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వస్తుందని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. అదేవిధంగా, జిల్లాలోని మిగతా గ్రామాల్లో కూడా పథకాలు ఏ క్షణమైనా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కాబట్టి అర్హుల జాబితాను మరోసారి వెరిఫై చేసి లబ్ధిదారుల ఫైనల్ జాబితా సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఒకే ఇంట్లో ఇద్దరికీ పథకాల లబ్ధి చేకూరాకుండా జాగ్రత్తగా వెరిఫై చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోనూ అనర్హులు జాబితాలోకి చూసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు రానివ్వదు, వేసవి సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, పట్టణాల్లో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పరిస్థితుల్లో స్థానికంగా ఉండే బోర్లను వినియోగించేలా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో స్థానిక తాగునీటి వనరులు బోర్లు, మోటార్లు, చేతి పంపులు ఏవైనా పనిచేయకుండా ఉన్నట్లయితే వెంటనే వాటిని మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజెస్ ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉండే ట్యాంకుల్లో నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పది రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకర్లను కూడా అవసరాన్ని బట్టి సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా ప్రత్యామ్నాయ నీటి వనరులు లేని గ్రామాల్లో ప్రైవేటు బోర్లను అందుబాటులోకి తీసుకొని వాటి ద్వారా తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి వచ్చే కూలీలకు పని ప్రదేశాల్లో ఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని



ఆదేశించారు. జిల్లాలో సాగు చేయని భూములను గుర్తించి మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్లకు ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వే సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్ల జాబితా మండలాధికారులకు పంపడం జరుగుతుందని, ఆ టీండ్లను కూడా వేగంగా సర్వే చేసి, 100% సర్వే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డిపిఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరు మెగా రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 నాల్గవరోజు మ్యాచ్ లు విజేతల వివరాలు







కాకినాడ, ఫిబ్రవరి 19 (నిజం ప్రతినిధి):కాకినాడ పట్టణం జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 వివిధ రాష్ట్రాల మహిళలు, పురుషుల జట్లు మొత్తం 08 మ్యాచులు జరిగాయి.నాలుగో రోజు జరిగిన హాకీ పోటీలకు డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శ్రీధర్, వెటరన్ వాలీబాల్ క్రీడాకారుడు ఎంపీ. సూర్యనారాయణ రాజు, రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ అధ్యక్షులు లంక జార్జ్, రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సెక్రెటరీ కె. పట్టాభి రామ్, సీనియర్ హాకీ కోచ్ పీ.మురళీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. హాకీ కోచ్ రవిరాజు ఈ మ్యాచలను పర్యవేక్షించారు.ఓడిస్సా సెక్రటేరియట్- ఢిల్లీ సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఓడిస్సా సెక్రటేరియట్ 16-0తేడాతో ఢిల్లీ సెక్రటేరియట్ పై విజయం సాధించింది.హర్యానా సెక్రటేరియట్ - తెలంగాణ సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో హర్యానా సెక్రటేరియట్ 18-0 తేడాతో తెలంగాణ సెక్రటేరియట్ పై విజయం సాధించింది.బిహార్ సెక్రటేరియట్ - ఉత్తరాఖండ్ సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో బిహార్ సెక్రటేరియట్ 7-1 తేడాతో ఉత్తరాఖండ్ సెక్రటేరియట్ జట్టు పైన విజయం సాధించింది.గుజరాత్ సెక్రటేరియట్ - రాజస్థాన్ సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో రాజస్థాన్ సెక్రటేరియట్ జట్టు 11-2 తేడాతో గుజరాత్ సెక్రటేరియట్ పై విజయం సాధించింది. పాండిచ్చేరి సెక్రటేరియట్ - ఉత్తరాఖండ్ సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తరాఖండ్ సెక్రటేరియట్ జట్టు 6-4 తేడాతో పాండిచ్చేరి సెక్రటేరియట్ జట్టుపైన విజయం సాధించింది. ఆర్ఎస్పీబీ సిమ్లా - ఆర్ఎస్పీబీ జైపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్పీబీ జైపూర్ 9-2 తేడాతో ఆర్ఎస్పీబీ సిమ్లా జట్టుపైన విజయం సాధించింది.ఆర్ఎస్పీబీ ముంబై - ఆర్ఎస్పీబీ చెన్నై జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్పీబీ ముంబై 5-1 తేడాతో ఆర్ఎస్పీబీ చెన్నై జట్టు పైన విజయం సాధించింది.ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ - గోవా సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ 23-0 గోవా సెక్రటేరియట్ జట్టు పైన విజయం సాధించింది.

## రీసర్వే పైలెట్ గ్రామంగా ఎన్నికైన పెసలబండ

**- క్షేత్రస్థాయిలో పరిసీలించిన సబ్ కలెక్టర్**



ఆదోనిఫిబ్రవరి 19 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) మండల పరిధిలో ఉన్న పెసలబండ గ్రామంరీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికకావడంతో గ్రామంలో జరుగుచున్న రీసర్వే ప్రక్రియను బుధవారం క్షేత్రస్థాయిలో సబ్ కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు అనంతరం రీసర్వే, రెవెన్యూ కు సంబంధించిన అంశాలపై గ్రామ సచివాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ ఈశ్వర్ ప్రసాద్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## పాదగయలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

**- సామాన్య భక్తులకు ప్రాధాన్యం**
**- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్...**



కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 19: పిఠాపురం పట్టణ పాద గయ క్షేత్రంలో ఈ నెల 26న జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లపై బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి క్షేత్రానికి వచ్చి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రమునకు సుమారుగా లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఈ మేరకు భక్తులు సౌకర్య దృష్ట్యా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం అత్యంత ప్రాధాన్యం కలిగిస్తున్నట్లు తెలుపుతూ నిభందనల ప్రకారమే భక్తులకు స్వామివార్ల దర్శనం కలిగిస్తామన్నారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విఐపి దర్శనం కోసం ఆలయ అధికారులు, భక్తులను ఇబ్బంది పెట్టవద్దని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఆర్టీవో ఎస్ మల్లిబాబు, దేవాదాయ శాఖ డీసీ డిఎల్వి రమేష్ బాబు, తహశీల్దార్ పి గోపాలకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు, క్షేత్ర కార్య నిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలోని రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ...

**- కే వీర బ్రహ్మాచారి, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ).**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను బుధవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు,ఖరీఫ్ 2024 -25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు, మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు, జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు,ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచిన పెదపూడి ఎస్ఐ



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా శ్రీ ఎస్పీ బిందు మాధవ్( ఐపీఎస్ ) మరియు కాకినాడ సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్ మరియు కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి ఎస్ చైతన్య కృష్ణ ఆదేశాల ప్రకారం పెదపూడి ఎస్సై పెదపూడి పిఎస్ క్రైమ్ నెంబర్ 46/20 %బ/ం 304(ఖ) ఖ్రాజ% కేసులో ముద్దాయి అయినా కేశవరపు బాలసుబ్రమణ్యం %ం/శీ% మోహన్ రావు %ఖ/ 35 ఎ%/కాపు సామర్లకోట అను ముద్దాయికి నాన్ బెయిలాబుల్ వారెంట్ కోర్టు ఆదేశాల మేరకు పెండింగ్ లో ఉండడంతో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ముద్దాయి సామర్లకోటలో దొరికినందువలన ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు వారి ముందు హాజరపరచడం మైనదని పెదపూడి ఎస్ఐ తెలిపారు. సదరు ముద్దాయిని కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాదారులకి కనువిప్పు కలిగించిన దివ్యాంగు వాహనదారులు



కాకినాడ, ఫిబ్రవరి 19 (నిజం ప్రతినిధి): శిరస్త్రాణం ధరించాలని పోలీసులు, యంత్రాంగం ఎన్ని అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నా, జరిమా నాలు విధిస్తున్నా చాలమందిలో మార్పు రావట్లేదు. కాకినాడ మెయిన్ రోడ్ లో పలువురు దివ్యాంగులు శిరస్త్రాణం పెట్టుకుని మూడుచక్రాల సైకిల్ పై వెళ్తూ బుధవారం కని పించారు. వారిని ఆదర్శంగా తీసుకో వాలని ట్రాఫిక్ పోలీసులు అభినం దించారు.

## ప్రజాసమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్న తొలి అక్షరం దినపత్రిక సేవలు అభినందనీయం

**- తొలి అక్షరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**
**- పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తొర్రూరు ఫిబ్రవరి 19(నిజం చెప్పుతాం)ప్రజలకు,పాలకులకు వారధిగా పనిచేస్తూ ప్రజాసమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయం అని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దిన పత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ....పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని అందులో తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాత్ర ప్రత్యేకమైనదని కొనియాడారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ప్రతి సంవత్సరం పెంపొందించుకుంటూ పోతూ మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమరాజు శేఖర్,పెద్దగాని సోమయ్య,మంగళపల్లి రామచంద్రయ్య, వర్కింగ్ జర్నలిస్టులు దూలం శ్రీను, సంతోష్, పంతం సురేందర్, విక్రమ్, అమీర్, మాచర్ల శ్రీనివాస్, నిజం న్యూస్ వెల్తూరి పూర్ణచందర్, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు లో ప్రాణాలు ఒదిలిన సైనికుడు పరిశ వెంకటేష్ కు జోహార్లు.... తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం గౌడపాలేనికి చెందిన పరీశా శ్రీనివాసరావు శివపార్వతి ల పెద్దకుమారుడు వెంకటేశ్ రాజస్థాన్ లో ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తూ దురదృష్టవశాత్తు మరణించటం బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. పరిస శ్రీనివాసరావు శివపార్వతి లకు పుట్టిన ఇద్దరు కుమారులు వెంకటేష్ మరియు గోపీకృష్ణ లను దేశ రక్షణ కోసం సైన్యంలో చేర్పించటం గర్వకారణం అని, అయితే అనుకోకుండా ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు లో జరిగిన దుర్ఘటనలో వారి పెద్ద కుమారుడు వెంకటేశ్ ను కోల్పోవటం వారి కుటుంబానికి తీర్చలేని లోటు అని సొకతప్త హృదయంతో తెలిపారు. దుర్ఘటనలో మరణించిన అమర సైనికుని మరణం గురించి ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులతో ను మరియు అధికారులతో ను మాట్లాడుతున్నట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. రేపు అనగా 20 ఫిబ్రవరి 2025 వ తేదీన ఉదయానికి అమర సైనికుడు వెంకటేశ్ పార్ధేవదేహం పిట్టల వానిపాలెం గౌడ పాలెం లోని వారి స్వగృహానికి రావచ్చు కనుక దేశ ప్రేమికులు అందరూ రేపు జరుగు అంతిమ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరణించిన జవాను వెంకటేష్ కు ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు మరియు సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు లు పాల్గొన్నారు.

## పర్యాటక పఠంలో కోట గుళ్ళకు ప్రత్యేక స్థానం

**- రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం**
**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**
**- కోటగుళ్లలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ల ఆవిష్కరణ**





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 19: కోటగుళ్ళకు పర్యాటక పఠంలో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర కోటగుళ్ళను సందర్శించి మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివ కళ్యాణ మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలను పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోట గుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ ఆరుముల్ల ఎల్ల స్వామి, సల్వాది సురేష్, దూదపాక పున్నమ్ కొడగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 19: భూపాలపల్లి జిల్లా చెల్పూర్లో బుధవారం గ్రామ దేవత బొడ్రాయి ఉత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా జరిపారు. గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు మంగళహారతులతో బొడ్రాయి వద్ద అట్ట హసంగా పూజలు నిర్వహించారు. కొత్త దుస్తులు ధరించి పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా బొడ్రాయి పండుగలో పాల్గొన్నారు. ఆడపడుచులు బిందెలతో నీళ్లు తెచ్చి గ్రామ దేవతలను అభిషేకించారు. ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, నాయకులు, ఊరు ప్రజలు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన సీఐ



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 19 నిజం న్యూస్ మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రాజీవ్ గాంధీ సెంటర్లో బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం మరిపెడ సిఐ రాజకుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాన్యానికి పూరుకొండ గణేష్ నీ ఉద్దేశించి మాట్లాడుతూ . యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోరుకొండ శ్రీనివాస్, కారంపూడి లింగన్న, కారంపూడి భద్రాచలం, గుండా గాని స్టాలిన్, కే ప్రశాంత్, సర్దార్, కోమటి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అయిన సరోత్తం రెడ్డికి ఒకటో నెంబర్ ఓటు వేసి గెలిపించండి



### - కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పలంటే భారీ మెజారిటీ తో ఎమ్మెల్సిగా బీజేపీని గెలిపించండి - దొంగల రాజేందర్, బట్టు రవి.

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం ఫిబ్రవరి 19: బిజెపి బలపరిచిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారిని అధిక మెజార్టీ తో గెలిపించాలని బిజెపి నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా, బుధవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సంఘమిత్ర కళాశాల ఉపాధ్యాయులను కలిసి, కరపత్రాలను అందచేసి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయగలిగే అనుభవం కలిగిన సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరారు. సరోత్తం రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. అలాగే 36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిని గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే బిజెపి బలపరిచిన పులి సరోత్తం రెడ్డి ని ఒకటో నెంబర్ ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊరటి మునిందర్, చెక్క శంకర్, మాదం మధు, కోరే సుధాకర్, గట్ల శ్రీనివాస్, మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండలంలోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి
### - ఓట్ల కొరకు విస్తృత ప్రచారం

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 2 నిజం న్యూస్:–గార్ల మండలంలో, బిజెపి పార్టీ అధ్యక్షులు, నక్క శివకృష్ణ, ఆధ్వర్యంలో,ఖమ్మం ,నల్గొండ, వరంగల్, టీచర్ ఎమ్మెల్టీ, ఎన్నికల ప్రచారం, గార్లలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులు, రాష్ట్ర నాయకులు మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, రావుల విమల్ కుమార్ జెన్, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని



బిజెపి పార్టీ, ఎమ్మెల్సీ అభ్యర్థి, పులి సర్వోత్తమ రెడ్డి, గెలుపు కొరకు, గార్ల మండలంలోని అన్ని స్కూల్స్, వెళ్లి టీచర్స్, ఓటు కలిగిన, ప్రతి ఒక్క టీచర్ ను కలిసి మా బిజెపి పార్టీ అభ్యర్థి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని, తెలిపారు. బిజెపి పార్టీ నాయకులు గార్ల విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ అభ్యర్థి మేనిఫెస్టో విడుదల చేస్తూ టీచర్ కి ఇచ్చిన హామీలను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే, బిజెపి పార్టీ మ్యానిఫెస్టో లో ఉన్న హామీలన్నీ అమలయ్యేలా కృషి చేస్తామనీ గార్ల మండల బిజెపి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ, టీచర్స్ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, గార్ల మండల బిజెపి పార్టీ నాయకులు గుగులోత్ దేవా వెంగలి బుచ్చిబాబు గోన సాయి కృష్ణ గుగులోత్ గణేష్ ఎడ్ల రాజశేఖర్ రామారావు గుగులోత్ రాంబాబు తరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### - తాపీ మేస్త్రి సంఘం నూతన అధ్యక్షులు సోమ హరిప్రసాద్



తొర్రూరు ఫిబ్రవరి 19 (నిజం చెప్పుతాం)సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ నూతన కమిటీ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మార్క అరుణ్ కుమార్, కోశాధికారిగా బైన అనిల్, ఉపాధ్యక్షులుగా మొగిలి మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా నీలం పెద్ద లక్ష్మయ్య, కల్లూరి నరసింహారావు లు బుధవారం డివిజన్ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తాపీ మేస్త్రీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ ,తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,మాపై నమ్మకంతో ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీని సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వండ్లకొండ కుమారస్వామి,సగర (ఉప్పర) కులానికి చెందిన తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై నల్లబోలా శంకర్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సంఘం సభ్యులు పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం సభ్యులు, గౌరవ సలహాదారులు సోమ రాజన్న, తాపీ మేస్త్రి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సామ్రాట్ హిందూ ధర్మ రక్షకుడు మొగల్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



తొర్రూరు ఫిబ్రవరి 19 (నిజం చెప్పుతాం) బిజెపితొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో తొర్రూర్ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఘన నివాళులు అర్పించడం జరిగింది హిందువులందరూ ఐకమత్యంతో ఉండాలని దేశ రక్షణకు పాటుపడాలని మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ పల్లె కుమార్ మరియు జిల్లా నాయకులు మండల నాయకులు సంపత్ బచ్చు సురేష్ విజయ్ కుమార్ జలగం రవి మంగళపల్లి యాకయ్య గంధం రాజు రాజ్ కుమార్ భరత్ దేవరకొండ విష్ణు గడ్డల శేఖర్ శీలం శ్రీనాథ్ నూకల నవీన్ పప్పిశెట్టి సంతోష్ కుమార్ హరీష్ నడిగడ్డ సందీప్ తాటి జగదీష్ బొమ్మ రాతి రాజ్ కుమార్ తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ గార్ల రైల్వే స్టేషన్లో మణుగూరు ఎక్స్ ప్రెస్ పునరుద్ధరింప చేయాలని

### - రైల్వే జిఎంకు ఎంపి బలరాం నాయక్ వినతి.



మహబూబాబాద్ జిల్లా,గార్ల, ఫిబ్రవరి 19, నిజం న్యూస్:సికింద్రాబాద్ నుండి విజయవాడ వరకు, ఒక్క ఏజెన్సీ మండలమైన,గార్ల రైల్వే స్టేషన్ లో మణుగూరు ఎక్స్ ప్రెస్ ని యధాతధంగా పునరుద్ధరించాలని, మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ పోరిక బలరాం నాయక్ కు ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఎంఎ జలీల్ కలసి వినతి పత్రం అందజేసిన,అనంతరం, వెంటనే స్పందించి రైల్వే జీఎం తో, బలరాం నాయక్ మణుగూరు ఎక్స్ ప్రెస్ గార్ల రైల్వే స్టేషన్లో హాల్టింగ్ పునరుద్ధరింప చేయాలని, అనేకమంది ప్రజలకు రాత్రి సమయాలలో ప్రయాణ సౌకర్యం కలిగి ఉన్నందున,రైల్వే జీఎం వద్దకు ఎంఏ జలీల్ ని మాట్లాడి నిలుపుదల కృషి చేయాలని జలీల్ ను ప్రతినిధిగా పంపుతున్నట్లు జలీల్ ఫోను ద్వారా తెలిపారు.

## శ్రీవిరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవము



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 19 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ, గ్రామ పంచాయతీ లక్ష్మి తండాలో గత 35 సంవత్సరాల నుండి ప్రతి మహాశివరాత్రికి పెద్ద పండుగగా జరుపుకుంటూ స్వయంగా అక్కడే వెలసి ఎన్నో వందలమంది కోరుకున్న కోరికలను నెరవేర్చిన శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్లకు ఆలయం నిర్మించడం జరిగింది. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ మాస బ" ఏకాదశి ది : 24-02-2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.ఆలయపూజారివాంకుడోత్ బంగారి ఆహ్వానితులు వాంకుడోత్ ప్రసాద్ వాంకుడోత్ వెంకన్న, బానోత్ మహేష్ సభ్యులుస్వామి,చందు,నందా, వీరన్న,సేవ,బిక్కుహరి,రాందాస్ ఉపేందర్,వెంకన్న,మోహన్, రమేష్, రవి.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరానికి అపూర్వ స్పందన



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 19(నిజం న్యూస్ ) చెన్నారావుపెట మండల కేంద్రంలో శంకర కంటి హాస్పటల్ ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది చెన్నారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలం లోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్ళు హాజరు అయ్యారు ఇందులో నుండి కంటి చూపు ప్రాబ్లం వున్న వాళ్ళు 62మంది కంటి ఆపరేషన్ కి సెలెక్ట్ కావడం జరిగింది వీరిని హాస్పటల్ యాజమాన్యం వారు హైదారాబాద్ లోని శంకర హాస్పటల్ కి బస్ లో తీసుకొని వెళ్లి ఫ్రీ గా కంటి ఆపరేషన్ చెపించడం జరుగుతుందిఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ గారు స్థానిక పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డి గారు ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి గారు నర్సంపేట కో ఆర్డినేటర్ పాలడుగుల శివగారు నెక్కొండ కో ఆర్డినేటర్ కొమ్మలు గారు ప్రగతి సేవా సమితి రీజినల్ కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న గారు ఫైనాన్స్ మేనేజర్ బరిగేల రాజ్ కుమార్ గారు మరియు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం

### - నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.
### - సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పని చేస్తున్నం, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో లో ఉండాలి . ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఐపిఎస్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (నిజం న్యూస్)..మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్. బుధవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అందరూ పోలీస్ అధికారులతో, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలుఅడిగితెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను సీసీటీవీ కెమెరాలనుఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు








సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు




### -ఏడిఏ విజయ చందర్

తొర్రూరు ఫిబ్రవరి 19 (నిజం చెప్పుతాం)ఎరువుల దుకాణాలలో ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ విజయ చంద్ర అన్నారు.శ బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎరువుల షాపులలో అధిక ధరలకు అమ్మి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. యూరియా కొరత లేదని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పమన్నారు. ఈ తనిఖీలో తొర్రూర్ వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

6:6.qxd 2/19/2025 11:42 PM Page 1



# కేంద్ర బడ్జెట్‌ను మళ్లీ సవరించాలి



**- తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ**
**- మాదన్నపేటలో బడ్జెట్ పత్రాలను దహనం చేసిన ఎంసీపీఐ (యు) నేతలు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 19(నిజం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని నిరసిస్తూ , 19 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల పిలుపులో భాగంగా నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలపడం జరిగింది .ఈ సందర్భంగా ఎంసీపీఐ (యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి , కేశెట్టి సదానందం మాట్లాడుతూ బిజెపి అనుకూల రాష్ట్రాలకు వేలాది కోట్ల రూపాయలు కేటాయించి , తెలంగాణకు మొండి చేయి చూపిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయ , కార్మిక ,ఉద్యోగ రంగాలను విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా బడ్జెట్ ను సవరించి అన్ని ప్రాంతాలకు సమ న్యాయం చేకూరేలా తిరిగి రూపొందించాలని వారు డిమాండ్ చేశారు .లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య ,కొత్తకొండ నరసయ్య ,గుర్రం రవి , కొప్పుల సమ్మక్క ,వైనాల పద్మ ,వక్కల రాజమౌళి , దండు సమ్మయ్య ,కందికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు .

# పురుగుమందుల వినియోగంలో రైతులు తీసుకోవలసిన భద్రతా చర్యలపై, రైతు చైతన్య సదస్సు నిర్వహణ

మహాదేవపూర్ (భూపాలపల్లి) ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం) బుధవారం రోజున ప్రముఖ పురుగుమందుల తయారీ సంస్థ ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ వారు, ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్ పేరున దేశవ్యాప్తంగా రైతులకు పురుగుమందుల వినియోగంలో తీసుకోవలసిన భద్రత చర్యల గురించి వివరించారు. ఇందులో భాగంగా ఈరోజు మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ మహమ్మద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో రైతు చైతన్య సదస్సు ను నిర్వహించారు. వీరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పురుగుమందుల పిచికారి సమయంలో చేయవలసినవి. 1) పురుగు మందులు కొనేటప్పుడు సరైన మందును ఎంపిక చేసుకొని పూర్తి వివరాలతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. 2) పురుగు మందులు తీసుకొని ప్రయాణం చేసేటప్పుడు వాటిని ఒక సంచిలో భద్రపరిచి ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచి జాగ్రత్తగా ప్రయాణం చేయాలి. 3) పురుగుమందులను ఇంటి వద్ద ప్రత్యేకంగా అల్మారా లో భద్రపరిచి తాళం వేసి ఉంచాలి ముఖ్యంగా పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలి. 4) పిచికారి సమయంలో మందు డబ్బా కు జతచేసిన కరపత్రాన్ని లేదా లేబుళ్లు పూర్తిగా చదివి అందులో ఇచ్చిన సూచనలను పాటించాలి. 5) ఎల్లప్పుడూ గాలి వీచే దిశకు అనుకూలంగా మాత్రమే మందులు పిచికారి చేయాలి దీనికి ముందుగానే భద్రత దుస్తులు పరికరాలను ధరించి గాలి వీచే దిశలో మందును పిచికారి చేయాలి. 6) పురుగుమందు ద్రావణాన్ని తయారు






చేసేటప్పుడు చేతులకు గ్లౌజులను వినియోగించి కర్ర సహాయంతో మందులను బాగా కలపాలి. 7) పురుగుమందులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే పిచికారి చేయాలి. 8) మందుల పిచ్ కారికి సరైన స్ప్రేయర్ లేదా సరైన యంత్ర పరికరాన్ని మాత్రమే వాడాలి. 9) పిచికారి తర్వాత చల్లని నీటితో సంపూర్ణంగా స్నానం చేసి విశ్రాంతి తీసుకోవాలి. చేయకూడనివి 1) పురుగుమందులను ఆహార పదార్థాలతో పశుగ్రాసాలకు దగ్గరగా నిలువ చేయకూడదు. 2) ఖాళీ అయినా పురుగుమందు డబ్బాలను శుభ్రం చేయకుండా ఆహార పదార్థాలను నిలువ చేయకూడదు. 3) నాజిల్లో ఏదైనా తట్టుకున్నప్పుడు నోటితో ఊది శుభ్రం చేయకూడదు. 4) ఎండ వర్షం మంచి ఉన్నప్పుడు మందులను పిచికారి చేయకూడదు. 5) మందుల పిచికారి సమయంలో పొగ తాగడం గుట్కా తినడం చేయరాదు. 6) గాలికి వ్యతిరేక దిశలో పురుగుమందులు పిచ్చకారి చేయకూడదు. 7) పిచికారి తర్వాత నలతగా అనిపించిన లేదా అనారోగ్యం సంభవించిన డబ్బాపై ఉండే లేబుల్ తో పాటుగా డాక్టర్ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. 8) పిల్ల పిల్లలతో పురుగు మందులు స్ప్రే చేయించకూడదు వారిని స్ప్రే చేసే పరికరాలను కూడా రానివ్వదు. 9) పురుగు మందులు స్ప్రే చేస్తున్న దగ్గర ఆహార పదార్థాలను ఉంచకూడదు. మొదలగు జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పిట్టల ఉదయ్,తొగరి రాకేష్ మరియు గ్రామ ప్రముఖులు 130 మంది రైతులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవల వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ జిల్లా ఆపరేషన్ ఎగ్సిగూటివ్ రాజ్ కుమార్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 19(నిజం న్యూస్ ఖానాపూర్ మండల కేంద్రంలోని అత్యవసర అంబులెన్స్ 108 వాహనాల్లోని పరికరాలు, మందులు, రికార్డు లను వరంగల్ జిల్లా ఆపరేషన్ ఎగ్సిగూటివ్ రాజ్ కుమార్ గారు పరిశీంచారు. వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచిస్తు సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యకం చేస్తూ సిబ్బంది ఎల్లప్పుడూ విధుల పట్ల అప్రమత్తతో ఉండాలని తగు సూచనలు సలహాలు అందించారు. ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతుండడం వల్ల దాని వలన వచ్చే వడదెబ్బను దృష్టిలో పెట్టుకొని తగిన సూచనలు తెలిపారు మరియు ప్రజలు ఈ యొక్క 108 సేవలను ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వాహనాల సిబ్బంది ఈఎంటి బెజ్జంకి రమేష్ సదానందం, పైలెట్ రాజు. సామల మధు పాల్గొన్నారు.

# ఆరు గడ్డివాములు దగ్నం





**- గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం.**
**- ఫోన్ చేసిన పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ .**
**- సకాలంలో స్పందించిన ఎంపీడీవో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, ( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం. రోడ్లు శుభ్రం చేసి చెత్తకు నిప్పంటించి వెళ్ళిపోయిన గ్రామ పంచాయతీ సిబ్బంది. ఆ నిప్పురవ్వలు పక్కనే ఉన్న గడ్డివాములపై పడడం వలన ఆరు గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. గడ్డివాములు కాలుతున్న సమయంలో పంచాయతీ సెక్రెటరీ కి ఫోన్ చేసిన పరుశురాం. మీటింగ్ లో బిజీగా ఉన్నానని ఫోన్ పెట్టేసిన తండ ధర్మారం పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఎంపీడీవో కి ఫోన్ చేసి విషయం తెలియపరిచిన పరశురాం (రాయుడు) విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో వెంటనే స్పందించి ఫైర్ సిబ్బందిని పంపించి మంటల్ని ఆర్పి వేశారు. సకాలంలో స్పందించి ఉండకపోతే మరింత ఆస్తి జరిగి ఉండేది అని లబోదిబోమంటున్న బాధిత రైతులు గుగులోతు భగవాన్, గుగులోతు పరుశురాం,గుగులోతు దేవేందర్, గుగులోతు వసంత్.

# డిబి స్కూలు నందు అవగాహనకార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 19 నిజం చెపుతాం న్యూస్ జిల్లా ఎస్పీసన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జి.ముత్తయ్య హుజూర్నగర్ పట్టణంలోని డి బి స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ గురించి, డ్రగ్స్ గురించి టిఆర్ఎ ఎఫ్ ఎఫ్ ఐ సి రూల్స్ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, దొంగతనాల గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా విద్యార్థులందరికీ సత్ప్రవర్తన గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి ప్రసాద్, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# అంబటిపల్లి లో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



. మహాదేవపూర్ (భూపాలపల్లి) ఫిబ్రవరి 19 (నిజం చెవుతాం)మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శివాజీ సైనికులంతా మెడిగడ్డ అంబేద్కర్ విగ్రహం నుండి శివాజీ శోభ యాత్ర బైకు ర్యాలీని నిర్వహించారు. శివాజీ త్యాగాలను వారి యుద్ధ పరాక్రమాలను గుర్తు చేస్తూ నినాదాలతో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, శివాజీ సైనికులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో 2 కోట్లతో గిరిజన భవన్ ఏర్పాటుకు కృషి

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తుంగతుర్తి ఫిబ్రవరి 19 నిజం చెపుతాంతుంగతుర్తి లో 2 కోట్ల నిధులతో గిరిజన భవన్ ఏర్పాటు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్లోశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు నియోజకవర్గపు గిరిజనులతో కలిసి ఆటపాటలు డాన్సులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గిరిజనులు కష్టపడి రసాయ రంగంలో రాణించుటకు అవిరాల కృషి చేసిన మహానీయుడు సంతు సేవాలాల్ మారాలని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో గిరిజన యువత గిరిజనులు నడుస్తూ గిరిజన జాగృతి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులు సోమ్లా నాయక్ రాజారాం నాయక్ నర్సింగ్ నాయక్ నరసింహ



నాయక్ భాస్కర్ నాయక్ వీరు నాయక్ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ నాగం సుధాకర్ రెడ్డి రాంబాబు యాదవ్ అజయ్ కుమార్ కొండరాజు దాసరి శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**- గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకువిద్యుత్ అంతరాయం.**
**- వినియోదారులందరూ సహకరించగలరు.**
**- మండల విద్యుత్ శాఖ అధికారి.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 నిజం చెపుతాం న్యూస్బీగురువారం 20-02-2025 న 33 %ఖ౧% సబ్ స్టేషన్ దిర్శించర్ల మరియు 33%౧జ% ముకుందాపురం సబ్ స్టేషన్ లలో మరమ్మతులు చేయుటకు గాను ఉదయం 10 గంటల నుండి 1-00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అలాగే దిర్శించర్ల సబ్స్టేషన్లోని ఎల్లాపురం 11 %ఖ౧% ఫీడరు ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2-00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ఇండస్ట్రియల్ వాళ్ళు అందరూ సహకరించవలసిందిగా మండల విద్యుత్ శాఖ అధికారి కోరారు.

# నేరేడుచర్ల గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యాధికారి నాగిని

**- ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి.**

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19 నిజం చెపుతాం న్యూస్: ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగిని అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏదైన తినే సమయంలో చేతులను శుభ్రంగా సబ్బు చేసుకోవాలని, తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రతను పాటించాలని కోరారు. 16 మందికి చెందిన విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి 33 మంది విద్యార్థులు జలుబు, దగ్గు ఉన్నట్లు గుర్తించారు. వారికి కావాల్సిన ముందులను అందజేశారు.





కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ శారద, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశాల విజయరాణి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పది



హుజూర్ నగర్ ఫిబ్రవరి 19 నిజం చెపుతాం న్యూస్ ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు హుజూర్ నగర్ లోని ఎమ్ డి ఆర్ పాఠశాల మరియు శ్రీ చైతన్య పాఠశాలలో జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతను సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు పివి దుర్గాప్రసాద్ విద్యార్థులకు సవివరంగా వివరించారు. వారు మాట్లాడుతూ మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని ఎన్నో యుగాల నుంచి వస్తున్న మార్పులు అన్నిటికీ కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలియజేశారు. జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఈ విధంగా మానవుని రూపంలో మరియు మిగతా జీవులలో కూడా క్రమేపి పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి రంగంలో సైన్స్ యొక్క పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలబోలు భూపాల్ రెడ్డిపి వెంకట రమణారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు

**- ఇండిగో సేవ ఉత్సవ్ పెయింటింగ్ కంపెనీ**

**- సొంత ఖర్చులతో రెండు లక్షల రూపాయలతో.**

**- పాఠశాలకు కలర్స్ వేయడం జరిగింది.**

**- వెంగమాంబ ట్రేడర్స్ పచ్చ వెంగళరావు బ్రదర్స్ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల ఫిబ్రవరి ,19 నిజం చెపుతాం న్యూస్మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దిర్శన్ చర్ల మండలం నేరేడుచర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఇండిగో సేవ ఉత్సవ్ వారి సౌజన్యంతో పాఠశాలకు మొత్తం పెయింటింగ్ వేయడం జరిగింది. దాదాపు రెండు లక్షల ఖర్చు ఇండిగో కలర్స్ కంపెనీభరించడం జరిగింది. దీనికి వెంగమాంబ ట్రేడర్స్ నేరేడుచర్ల .పచ్చ వెంగళరావు బ్రదర్స్ గారి గైడెన్స్ తో పాఠశాల మొత్తం కూడా పెయింటింగ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనియన్ 40 మంది పెయింటర్స్ ఉచితంగా పెయింటింగ్ వేయడం జరిగింది .వారికి పాఠశాల తరపున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. అంబేద్కర్ పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వరాల సైదులు గౌరవాధ్యక్షులు పంగా వెంకన్న పాల్గొన్నారు. ఇండిగో సేవ ఉత్సవ మేనేజర్ సాగర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత పాఠశాలను అభివృద్ధి చేయడమే మా యొక్క ఇండిగో పెయింటింగ్ కంపెనీ ఉద్దేశమని తెలియజేశారు పేద పిల్లల ముఖములో ఆనందం చూడటమే కంపెనీ ఉద్దేశం అని తెలియజేశారు .ఇంకా ఇలాంటి స్కూలు ఎక్కడైనా ఉంటే మాకు తెలియజేయగలరని ఎం.ఈ.ఓ .కి విన్నవించారు. సేల్స్ అధికారి జీవన్ , కార్తీక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి ,మండల విద్యాధికారి పుత్తూరు సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టుమదు., పాఠశాల చైర్మన్ కిరణ్మయి పెయింటర్స్ ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నాగవాణి , స్వాతి , చల్ల ప్రభాకర్ రెడ్డి సంధ్య, పాఠశాల సిబ్బంది అంజయ్య ,మాధవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థి పూల రవీందర్‌కు మద్దతివ్వండి

హుజూర్ నగర్ ఫిబ్రవరి 19వ నిజం చెపుతాం న్యూస్ నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ అయిన పూల రవీందర్ కు అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ కన్వీనరసర్దార్ పుట్టం పురుషోత్తమరావు హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర రావు పటేల్ , హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో మున్నూరు కాపుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు ఈ దేశంలో అనేక రంగాల వెనుకబడి ఉన్నారని రాజ్యాధికార సాధనలో తమ వాటాన్ని సాధించడం కోసం బీసీలు పోరాడుతున్నారని స్వాతంత్రం వచ్చి ఇన్నాళ్ళయినప్పటికిని బీసీలకు న్యాయం జరగలేదన్నారు. కుల గణన పేరుతో బీసీలను తక్కువ సంఖ్య చూపే ప్రయత్నం జరుగుతుందని ఈ కుట్రను బీసీ ఉద్యమాలతో అడ్డుకట్ట వేయాలన్నారు.బీసీలంతా ఐకమత్యంతో రాజ్యాధికార వాటా కోసం ఉద్యమించాలని అందులో భాగంగానే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన బడుగు బలహీన వర్గాల సామాజిక వర్గానికి చెందిన పూల రవీందర్ ను అన్ని వర్గాలు ఆదరించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటాలన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు ఉన్న ప్రతి ఒక్కరిని కలిసి పూల రవీందర్ కు ఓటు వేసే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూళిపాల శ్రీనివాస్ రాయల వెంకటేశ్వర్లు మండలం అధ్యక్షులు కోల నాగేశ్వరరావు నియోజకవర్గ నాయకులు పాలేటి రామారావు ఆకుల రాము మేకల సైదయ్య రామి శెట్టి రాము న్యాయవాది కాలువ శ్రీనివాసరావు కొట్టు శేఖర్ సందీప్ బండి



నాగేశ్వరరావు కొట్టు మోహన్రావు గనిపి శెట్టి సత్యనారాయణ కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు తదితర మున్నూరు కాపు సోదరులు పాల్గొన్నారు.

# శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం



కోదాడ రూరల్ న్యూస్ కాపుగల్లు, ఫిబ్రవరి 19 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం పరిధిలో గల కాపుగల్లు గ్రామంలో పోషణ అభియాన్ సామూహిక కార్యక్రమంలో భాగంగా అంగనవాడి సెంటర్లో సీమంతాలు అన్నప్రాసన కార్యక్రమము ఘనంగా జరిగించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు, పిల్లల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూపర్వైజర్ సంధ్య మేడం, సిడిపిఓ మేడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు ఏడు నెలలు దాటిన పిల్లలు తీసుకోవలసిన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన జాగ్రత్తలపై సిడిపిఓ మేడం లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మరియు అంగనవాడి సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలో చదువుతున్న పిల్లలు వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆయాలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్మెంటు ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**- ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుగ్గారెడ్డి గార్డెన్స్ లో రక్తదాన శిబిరం**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 19 శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం షాద్ నగర్ బుగ్గారెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన గుర్తింపుగా చిన్నారుల దృష్టిలో ఉంచుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసమే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.జే.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహాకార్యదర్శి మటం రాచయ్య ,బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ,చెట్ల వెంకటేష్, బీజేపీ వంశీ, మంగ విజయ్, రోళ్ళ గిరి,వినయ్,విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు కురవగడ్డ భాను,హృషీకేశ్, శ్రీ కృష్ణ, సందీప్, జస్వంత్, గౌతమ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు లింగమంతుల స్వామికి బోనం సమర్పించిన మాజీ ఎంపీ బడుగుల



సూర్యాపేట రూరల్ న్యూస్ దురాజ్ పల్లి, ఫిబ్రవరి 19( నిజం చెబుతాం ) తెలంగాణ లోని రెండవ అతిపెద్ద జాతర పెద్దగట్టు (గొల్లగట్టు) లో శ్రీ లింగమంతుల స్వామి , చౌడమ్మ ,ఆకు మంచమ్మ అమ్మవార్లకు బోనం మొక్కుబడిని కుటుంబ సభ్యులతో కలిసి మాజీ రాజ్యసభ సభ్యులు , సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగయ్య యాదవ్ గారు సూర్యాపేట పట్టణంలోని వారి నివాసం నుండి కుటుంబ సభ్యుల నడుమ వారి కుమారుడు డాక్టర్ బడుగుల యశ్వంత్ యాదవ్ గారు స్వామివారి ముడుపు గంప ఎత్తుకొని పట్టణం నుండి డీజే పాటలతో , యాదవుల బేరీల చప్పులతో , శివపార్వతుల ,పోతరాజుల వేషధారణ, నడుమ వారు పెద్దగట్టు జాతరకు చేరుకొని స్వామివారికి బోనం సమర్పించి స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని , చల్లని చూపులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఛత్రపతి శవాజీ మహారాజ్ జయంతి



నేరేడుచర్ల ఫిబ్రవరి,19 నిజం చెపుతాం న్యూస్: చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..శివాజీ మొగల్ ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు.యువత ప్రతి ఒక్కరూ శివాజీ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని నేటి భారతదేశంలో హిందువులపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కొనియాడారు.కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి,కాల్వ సైదులు,జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు,ఉప్పెల్లి ప్రవీణ్,కొణతం నాగిరెడ్డి,ఎడవెల్లి అరుణ్,అంబటి నాగేశ్వరరావు,కాలం నాగయ్య,రాజేష్,శంకర్ రెడ్డి,వీరబాబు తాళ్లూరి రమేష్,

# పెద్ద గట్టు జాతర( గొల్ల గట్టు) స్వామివారికి బోనాలు సమర్పించిన ఎమ్మెల్సీ శ్రీమతి కల్వ కుంట్ల కవిత



కోదాడ రూరల్ న్యూస్, ఫిబ్రవరి 19 ( నిజం చెపుతాం) తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతర పెద్దగట్టు (గొల్ల గట్టు) నిన్న పెద్దలు గౌరవనీయులు మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో స్వామివారికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు మరియు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు అనంతరం బడుగుల లింగయ్య యాదవ్ గారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి , బొల్లం మల్లయ్య యాదవ్ , నోముల భగత్ యాదవ్ , దూదిమెట్ల బాలరాజు యాదవ్ , అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు , బడుగుల శ్రీనివాస్ యాదవ్ , బడుగుల ఉపేందర్ యాదవ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



కేశంపేట ఫిబ్రవరి 19(నిజం చెపుతాం)కేశంపేట్ మండల కేంద్రంలోని వేమలనర్వ గ్రామ చౌరస్తాలో ఈరోజు ఉదయం 10:30 కు చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలతో జయంతి నిర్వహించడం జరిగింది. బహుజన చక్రవర్తి.తనువంతా స్వాభిమానంపరాయిపాలకులకు సింహస్వప్నం,భారత జాతి వీరత్వానికి ప్రతీక...భరతమాత వీరపుత్రుడు,"ఛత్రపతి శివాజీ మహారాజ్" జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రసన లక్ష్మి,యువజన నాయకులు అవ రాఘవేందర్,,శ్రీకాంత్,బల్రాజ్,మాధవులు,వేణు,ఆంజనేయులు,శ్రీకాంత్,శివ,యాదయ్య,శ్రీను,మల్లేష్,ప్రభాకర్,మల్లేష్,ఆనంద్,మహేష్, శ్యామ్ పర్వతాలు,శివ,రమేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో...



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 ( నిజం చెపుతాం ) : - శ్రీ శ్రీ లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతరకు భేరి రామ్ చందర్ యాదవ్ స్వామివారిని దర్శించుకున్నారు తెలంగాణ నలుమూలల నుంచి.. యాదవ్ సోదరులు, బంధుమిత్రులూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జానన్న అభిమానులు... వేల సంఖ్యలో పాల్గొని లింగమంతుల జాతర (గొల్లగట్టు )ర్యాలీని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి... తీన్మార్ మల్లన్న , బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ , సదర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ నాయకులు సూర్యకాంతరావు, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్( కంటెస్టూడ్ ఎమ్మెల్యే ). యాదవ్ హక్కుల పోరాట సమితి మేకల రాములు యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, అంబర్పేట శ్రీనివాస్ యాదవ్, యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ , సుందరయ్య యాదవ్, బీసీ శ్యామ్ యాదవ్, గుజ్జా సత్యం, వెంకటేష్, తదితర వివిధ సంఘాల నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సమాజ సేవ చేయడం గొప్ప విషయం - పి ఏ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 ( నిజం చెపుతాం ) : – సమాజ సేవ చేయడం గొప్ప విషయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ అరేకపూడి గాంధీ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ జనప్రియనగర్ కాలనీ ఫేజ్ 1అండ్ 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్ధన మేరకు తన స్వంత నిధులు వెచ్చించి కాలనీలో దాదాపు 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి. చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో కలిసి ప్రారంభించారు. చిన్న వయసులోనే ధాత్రి నాథ్ గౌడ్ చేస్తున్న సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఎస్. ఐ. మాణిక్యం, జనప్రియనగర్ ఫేజ్ 1 ప్రెసిడెంట్ జయసూర్య, మల్లికార్జున్, ఫేజ్ 2 ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ సుధాకర్ దాస్, జనప్రియ అపార్టుమెంట్స్ ఫేజ్ –1 ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రవి యాదవ్ అధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దిన వేడుకలు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం ) : – బుధ వారం రోజు శేరిలింగంపల్లి లోని బి.ఆర్.ఎస్ పార్టీ మసీదు బండ ఆఫీసులో కూకట్ పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు ఎం. రవి యాదవ్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చింతల శ్రీకాంత్ యాదక్, బుయ్య మల్లేష్ గౌడ్,గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్,సాయి నందన ముదిరాజ్,గంగాధర్ గౌడ్, శ్రీశైలం యాదవ్,సతీష్ గౌడ్,నవీన్ గౌడ్, మున్నా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# 3వ రోజు స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వి విజయలక్ష్మి



**- డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ**

షాద్ నగర్ నిజం చెపుతాంఫిబ్రవరి 19 తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారము షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 3వ రోజు కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులతో ప్రత్యేకమైన పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల వారి కంటి చూపు లోపాలకు అనుగుణంగా, కంటి అద్దాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వము నుండి విద్యార్థులందరికీ ఉచిత అద్దాలను అందజేయబడుతుంది అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే టీములు వారు, అమంగల్ నుండి, మహేశ్వరం నుండి, శంషాబాద్ నుండి మరియు షాద్నగర్ డివిజన్ నుండి, ఆర్ బి ఎస్ కే పీములవారు, వారి వెహికల్ ద్వారా విద్యార్థులను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి తదుపరి వారి యొక్క గ్రామాలకు ఆర్ బి ఎస్ కే వెహికల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేసారు. మొదటిరోజు 278 మందిమంది విద్యార్థులకు, రెండవ రోజు 350 మంది విద్యార్థులకు, ఈరోజు అనగా మూడవరోజు 370 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత ఆప్తాలిమిక్, డాక్టర్ సౌజన్య ఆప్తాలిమిక్, డాక్టర్ పద్మలత, పి ఎం ఓ ఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మి,, డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తిక్, డాక్టర్ సంధ్య మరియు ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తున్న జనసేన ఇంచార్జ్ మాధవరెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 ( నిజం చెపుతాం ) : – తెలంగాణ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చింది. సింబల్ ను రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లిలో సమస్యలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారులను కలిసి పిర్యాదు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదు.ప్రజాప్రతినిధిలు శంకుస్థాపనలు చేసిన కూడా పనులు మొదలు పెట్టడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని , ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అయిపోతుంటే కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థల ధన దాహానికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.చందానగర్ సర్కిల్ లో 100 కోట్లు పన్నులు వసూలు ఐనా కూడా అభివృద్ధి పనులను అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదు.రోడ్లను తవ్వి కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయడం లేదు.ఎక్కడ చూసిన రోడ్లు, గుంతలమయంగా కనిపిస్తున్నాయి.అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు.వర్షాలు పడ్డప్పుడు రోడ్లపై గుంతలు ఏర్పడడం సహజం.కాగా ఇప్పుడు వర్షాలు లేకున్నా అదే పరిస్థితి ఉంది. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అభివృద్ధి పనులు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా.. అక్రమ అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరు సైతం మారడం లేదు. అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పుమంటున్నా.. జిహెచ్ఎంసి అధికారులు ఎందుకో లైట్ తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. ఇల్లీగల్ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. 'అనేవాళ్లు అంటూనే ఉంటారు.. మనం చేసే పని చేసుకుందాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. స్థలం తక్కువైనా సెల్లార్లు తవ్వి 7, 8 అంతస్థుల నిర్మాణానికి ఏమాత్రం తగ్గేది లేదంటున్నారు. ఎవరికేం పోయేది లేకున్నా జీహెచ్ఎంసీ మాత్రం భారీగా తన ఆదాయాన్ని కోల్పోతోంది. ప్రజా సమస్యల పైన ప్రజల తరఫున ప్రశ్నించడానికి శేర్లింగంపల్లి




జనసేన పార్టీ "నమస్తే శేర్లింగంపల్లి" అనే నిదానంతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ శేర్లింగంపల్లి గా ముందుకు వెళ్తాం.

# రైతు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదు

**- సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ..**

మాడ్గుల ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం): గత పది సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలపై అదేవిధంగా ఇతర సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ను విమర్శించే హక్కు కేటీఆర్ కు, బిఆర్ఎస్ నాయకులకు లేదని ఆయన అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణ కేంద్రంలో రైతు పేరుతో పెట్టిన దీక్ష దొంగ దీక్ష అని వారు ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం అని వారు అన్నారు.పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమాత్రం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో మోసపూరితమైన హామీలతో ప్రజలను నమ్మించి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు ప్రజలను కలవడానికి ఇష్టపడని మీరు ఇప్పుడు అధికారం పోగానే ప్రజలు గుర్తుకొస్తున్నారా అని విమర్శించారు.రైతుల పేర్లు చెప్పుకొని రైతు దీక్ష అని దొంగ దీక్షతో రైతుల సంక్షేమ పథకాల గురించి కేటీఆర్ మాట్లాడే మాటలను ప్రజలు చీకొడుతున్నారని పదేళ్ళు చేసిన పనులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతు ఋణమాఫీ అని మోసపూరితమైన హామీతో రెండుసార్లు గద్దెనెక్కి కనీసం ఒక్కసారైనా లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని వారు గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదా అని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన యేడాది కాలంలోనే రైతులందరికీ భారతదేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాదే అని వారు చెప్పారు.ఋణమాఫీ తో పాటు రైతులందరికీ రైతు భరోసా కింద యేడాదికి ఎకరానికి 12000 / రైతు ఖాతాలో జమ చేస్తున్నామని వారు వారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు కూలీలను పట్టించుకోకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000/ రైతు కూలీలకు అందజేస్తున్నామని వారు వివరించారు.వరి సాగు చేసే రైతులకు ఉరే అన్నది విఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరి సాగుచేసే రైతులందరికీ క్వింటాలకు 500రూ రూపాయల బోనస్ అందజేస్తున్నామని వారు గుర్తు చేశారు.రైతుబంధు పేరుతో అసలైన రైతులకు ఇవ్వకుండా గుట్టలకు, వెంచర్లకు,రోడ్లకు, వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు వేసి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసిన ఘనత మీది కాదా అని వారు విమర్శించారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ 10 సంవత్సరాలు ఇవ్వకుండా కాలయాపన చేసింది కేసీఆర్ కాదా అని దుయ్యపట్టారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,రుణమాఫీ చేయలేదని,ఉద్యోగాలు కల్పించలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని పైగా ఇందిరమ్మ ఇండ్లు ఏవి అని అడగడానికి నీకు నోరెట్ల వచ్చింది కేటీఆర్,స్థానిక సంస్థల ఎన్నికలలో కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి తెలంగాణ ప్రజలు చెప్తారని వారు అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం నుండే కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభం అవుతుందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని



చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,70 వేల ఉద్యోగాలు పదిలక్షల ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలు చేసిందని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం చరిత్రలోనే శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వందల కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని వారన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల మద్దతుతో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుంటారని వారు ధీమా వ్యక్తం చేశారు.

# లోకేశ్వరం మండలంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రం లో మరియు గ్రామాలలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో శివాజీ ఒక గొప్ప యోధుడు. సువర్ణ అక్షరాలతో లిఖించబడిన పేర్లలో శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత వుంది. చిన్నతనంలోనే మొగలుల దాడిలో హిందూ మతం అంతరించిపోతుందని అందరూ చేతులే ఎత్తేసిన సమయంలో శివాజీ మండే నిప్పు కణంల దూసుకు వచ్చాడు. మొగల రాజులతో విరోచితంగా పోరాడి హిందూ మతాన్ని కాపాడిన ఒకే ఒక్క మరాఠా మహారాజు. అందుకే ఆయన యొక్క జన్మదినోత్సవాన్ని భారతదేశమంతటా ఒక పండగల జరుపుకుంటారని



అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువకులు, గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పోచారం



కోటగిరి, ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం ): కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అణచివేతకు గురవుతున్న ప్రజలకు అండగా నిలిచిన మహా వీరుడు శివాజీ అని కొనియాడారు. శివాజీ చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విగ్రహ దాత పోచారం సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్, మాజీ సర్పంచ్ సాయిలు, ఎజాజ్ ఖాన్, గోవింద్, సుధాకర్, సోఫాన్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన జేరుపోతుల కుమార్

జనగామ జిల్లా ఫిబ్రవరి 19(నిజం చెప్తాం):తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సెంట్రల్ పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కుందారం కృష్ణచారి మాజీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి రాముని హరీష్ జేరుపోతుల కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు జేరుపోతుల.కుమార్ మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారికి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూగతంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా జనగాం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి. జనగామ జిల్లా మొట్టమొదటి అధ్యక్షులుగా మరియు 2024 వరకు జనగామ నియోజకవర్గ ఇన్చార్జిగా పని చేసినాను. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల గుండెల్లో తెలుగుదేశం పార్టీ గ్రామ గ్రామాల సజీవంగానే ఉందని రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని.భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం పని చేస్తానని తెలుపుతూ సహకరించిన పట్టణ అధ్యక్షులు కొత్తపెల్లి సమ్మయ్య ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ఎల్లేష్ కి జిల్లా నాయకులకు మైనార్టీ నాయకులకు/రాష్ట్ర / జాతీయ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



# పశు పోషణ ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### - న్యాల్కల్ మండల పశు వైద్యాధి కారి డాక్టర్ గణేష్



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిది ఫిబ్రవరి 19(నిజం చెపుతాం )పాడి రైతులు ఆర్థికంగా లాబాలు పొందాలంటే మేలుజాతి పాడి పశువులను పెంచుకోవాలని మరియు వాటి పోషణ ఆరోగ్యం పై తగిన జాగ్రతలు తీసుకోవాలని డా గణేష్ అన్నారు. బుధవారం నాడు న్యాల్కల్ మండలం మీర్జాపూర్ ఎన్ గ్రామం లో జిల్లా పశు ఘణాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలోపశుసంవర్ధక శాఖ సహకారం తో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిభిరంలో అయన పాల్గొని పశువులకు ఘర్భస్త పరీక్షలు సాధారణ చికిత్సలు చేశారు. అవసరం ఉన్న వాటికి తగిన మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా అయన పశువుల పోషణ. మేలుజాతి పశువుల పెంపకం ఆరోగ్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.మరియు దూడలకు. నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తూక్క రెడ్డి. గోపాల మిత్రలు ధనరాజ్. జనార్దన్ రెడ్డి. నాగప్ప.పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మాదకద్రవ్యాల దుర్వినియోగ ప్రచారం...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 (నిజం చెబుతాం)తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి జి ఏ ఎం బి ) హకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టింది. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకుయాంటీ డ్రగ్ సోల్జర్స్ గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డా.ఆర్. చంద్రసాగర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ( టీ జి ఏ ఎన్ బి ) నుండి ఇన్స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై చిరంజీవిలు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. అకడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.జి.తిరుపతయ్య పాల్గొని ప్రసంగించగా, అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సైనికుడిలా ప్రచారపోరాటం చేయాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలపాలని కోరారు. ఎ.ఎన్.బి. సిఐ రామ్ ప్రసాద్ పలు డ్రగ్స్ బాధిత కేసులను,వాటి పరిణామాలను ఉదహరించి పిపిటీతో ప్రసంగించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక చట్టాలు- సెక్షన్లు - శిక్షలు తెలిపారు. ఎన్ఎ స్ ఎస్ వాలంటీర్ సిహెచ్.యమున యువతకు పునరావాసం, డీ అడిక్షన్ అనే అంశాలపై ప్రసంగించింది. ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ కీ, నేరాలకీ మధ్యగల సంబంధాల దృష్ట్యా తెలంగాణాని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత యువతదే అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.గీత మాట్లాడుతూ వివిధ రకాల డ్రగ్స్ లను ఉదహరించారు. డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమం ప్రాథమిక లక్ష్యమని అన్నారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకి ధృవపత్రాలు అందజేశారు.



# అవినీతి శాఖ అధికారుకి పట్టుబడ్డ మక్తల్ సీఐ, ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లా మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అవినీతి శాఖ అధికారులకు 20వేల రూపాయల నగదు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. అవినీతి శాఖ అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో చార్జిషీట్ దాఖలు చేస్తున్నప్పుడు కేసు తీవ్రతను తగ్గించేందుకు అధికారికంగా అనుకూలంగా వ్యవహరించడానికి ముందుగా ఫిర్యాదుధారుని నుండి రూ.40,000 వేలు లంచం డిమాండ్ చేసి అందులో నుండి రూ.20,000 వేలు తీసుకుంటుండగా అనిశా అధికారుల చేతికి చిక్కినట్లు వారు తెలిపారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ గుండెమోని చంద్ర శేఖర్ తో పాటు అదే సిఐ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు కానిస్టేబుల్ లు సింగసాని శివ,కుర్వ నర్సింహులు లను అదుపులో తీసుకున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా సరే లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# చిరు వ్యాపారులకు కమ్యూనిటీ సెంటర్ రూ.కోటి 15లక్షల నిధులు మంజూరు

### - నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 (నిజం చెబుతాం)ఉప్పల్ లో చిరు వ్యాపారుల కమ్యూనిటీ సెంటర్ నిర్మాణపనులకు కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు రూ.కోటి 15 లక్షల నిధులను మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో బుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు.చిరు వ్యాపారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గం లోనూ అభివృద్ధి తోపాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో నాగూర్ బాషా ,పీరంభి ,అల్లా బాషా ,కాజా మౌలానా ,ఖాజా మల్లికార్జున్ ,నడిపి మౌలానా



,నవీసభ్ ,శ్రీను ,ఖాదర్ బాషా ,సిద్ధయ్య ,డివిజన్ అధ్యక్షుడు బాకరం లక్ష్మణ్. ఈగ అంజయ్య.తేల్కల మోహన్ రెడ్డి. తుమ్మల దేవి రెడ్డి. తుమ్మల రాజేందర్ రెడ్డి. ఖాజా మౌలానా.నాగారం వెంకటేష్. సల్ల ప్రభాకర్ రెడ్డి.సుఖ జీవన్. మంద మురళి కృష్ణారెడ్డి. సుంకు శేఖర్ రెడ్డి. మా శెట్టి రాఘవేందర్ గుప్తా. పూజారి హనుమంతు. భాస్కర్ రెడ్డి . అన్వర్. అఫ్జల్. ప్రశాంత్



రెడ్డి.హనుమాన్ దాస్, శ్రీను, ప్రసాద్,అశ్విన్, పండ్ల వెంకటేష్,మామిన్ల శ్రీకాంత్, కిషోర్, శ్రీకాంత్, నందు, పులేందర్,గౌరిషర్టీ శ్రీనివాస్. కోరుట్ల శ్రీనివాస్. బ్రహ్మాజీ. తెలుకుంటల ప్రవీణ్ . సంపత్. శ్రీకాంత్. రామకృష్ణ.సురేష్.పులిరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 ( నిజం చెబుతాం ) రామంతపూర్ మెయిన్ రోడ్డు టీవీ స్టూడియో వద్ద గల శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, పాల్గొని శివాజీ మహారాజ్ కు పూలమాలలతో ఘన నివాళు లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్థాపించిన గొప్ప సామ్రాజ్యం ఆధునిక భారతీయ చరిత్రపై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఆయన కొంకణ్ తీరాన్ని విస్తరించి ఉన్న శక్తివంతమైన నావికాదళ సైన్యాన్ని నిర్మించాడు.మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన ధైర్యవంతులైన భారతదేశ పాలకులలో ఛత్రపతి శివాజీ ఒకరిగా పరిగణించబడతారు కొన్ని కొనియాడారు, కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు, వేములకొండ సోమశేఖర్ గౌడ్, ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, శాగ రవీందర్, వేముల తిరుపతయ్య, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పడిగెం నాగేష్, నిరంజన్ గౌడ్, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, ఆనంద్, శీలం సోమశేఖర్ గౌడ్, పర్రి శ్రీనివాస్, తాళ్ల మంగా గౌడ్, వీణ, డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

# కేంద్ర రాష్ట్ర రక్షణ రంగ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

### - గోల్ సెట్టింగ్... సక్సెస్ టిప్స్... టైం మేనేజ్మెంట్ అంశాలపై అవగాహన.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారంవారియర్స్ డిఫెన్స్ అకాడమీ, లయన్స్ క్లబ్ నారాయణపేట ఆధ్వర్యంలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు కాంపిటేటివ్ స్పిరిట్, గోల్ సెట్టింగ్, సక్సెస్ టిప్స్, టైం మేనేజ్మెంట్, కేంద్ర రాష్ట్ర రక్షణ రంగ ఉద్యోగాలపై వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆర్మీ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ హాజరై విద్యార్థులకు గోల్ సెట్టింగ్, సక్సెస్ టిప్స్, టైం మేనేజ్మెంట్ అంశాలపై గంటన్నర పాటు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ ముందున్న 60 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లక్ష్యం నిర్దేశించుకుని మంచి ఆహారపు అలవాట్లు, ఏకాగ్రత, సమ భావన అనే విషయాలను అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రాణం ఉన్న జీవులలో పోలిస్తే కేవలం మనిషికే విలువ ఉందని, మనుషుల్లో కూడా విలువ



ఉన్న వారికే సమాజంలో గౌరవం ఉందని ప్రతి ఒక్కరు కూడా సమాజంలో విలువ పెంచుకునే స్థాయికి ఎదగాలన్నారు. జ్ఞానం ఉంటేనే మనిషికి కావాల్సిన వనరులు దగ్గరికి వస్తాయన్నారు. జీవితంలో పై స్థాయికి ఎదగాలని ఒకరు చెప్తే తెలుసుకోవద్దని సొంతంగా తమకు తామే ఒక రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో రాణించాలన్నారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను



గురించి అభినందించారు.. అనంతరం వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పై కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్ కాట్రగడ్డ విజయకుమార్, రవి కుమార్ గౌడ్, లయన్స్ క్లబ్ నారాయణపేట అధ్యక్షుడు జి రాఘవేందర్ రెడ్డి, మోహన్, సాయినాథ్, బాలు, మురళీధర్, శేషమ్మ, ఆర్మీ జవాన్లు ఆయా పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి...

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( నిజం న్యూస్)వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరు-స్వచ్ఛభారత్ మిషన్, ఉపాధి హామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025 జల శక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై ఎంపీడీవో ఎంపీవో ఉపాధి హామీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీలకు వేసవిలో అండగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ ను ఇంప్రూవ్ చేయాలన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా గ్రామాలలో నర్సరీల ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 11 సంవత్సరాల పాటు నర్సరీల నిర్వహణ జరుగుతున్నా చాలాచోట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలన్నారు. మోటార్లు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి, రంగారావు, హౌసింగ్ పీడీ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి గ్రామాల్లో వైద్య శిబిరం...



చర్ల ఫిబ్రవరి 19 (నిజం న్యూస్ ) ఆదివాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన బత్తినపల్లి, బట్టి గూడెం గ్రామాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు వైద్యధికారి డాక్టర్ ఈ రమేష్ 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల ప్రకండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు మండల ప్రముఖ్ ఇప్ప రాజు డ్రైవర్ బండారి జగదీష్,యసం నాగేష్ ఆచార్యులను కొమరం,అనిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై.. పోలీస్ ఉక్కు పాదం..

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ఉమ్మడి ఖమ్మం బ్యూరో.. ఫిబ్రవరి 19 (నిజం న్యూస్ )అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి రోహిత్ రాజు అక్రమాలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.ఇసుక రీచ్ లపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ నిబంధనల ప్రకారమే ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాల్వంచ మండలంలోని నాగారం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టును, చర్ల మండలంలోని వీరాపురం, చింతకుంట, మొగళ్ళపల్లి ఇసుక ర్యాంపులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేసారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులుదరూ సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా



ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని



పరిశీలించారు.ఇసుక అక్రమ రవాణాపై జిల్లా పోలీస్ బాస్ నజర్ పెట్టడంతో అక్రమార్కులకు చెక్ పడినట్లేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# భద్రాచలంలో చైన్ స్నాచింగ్



భద్రాచలంఫిబ్రవరి19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళ మెడలో ఉన్న గొలుసు గుర్తుతెలియందుండగలు లాక్కు వెళ్లిన సంఘటన బుధవారం భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. భద్రాచలం పట్టణంలోని ఇందిరా మార్కెట్ రోడ్డులో గల కిరాణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు షాప్ యజమానురాలు మెడలో సుమారు 7తులాల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు. వెంటనే బాధితులు 100కు డయల్ తెలియజేయడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# ఘనంగా ఖమ్మం ఎంపీ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

కల్లూరు ఫిబ్రవరి 19 ( (నిజంన్యూస్)మండల పరిధిలో నారాయణపురం గ్రామంలో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఎంపి జన్మదినం ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఎంపి రామ సహాయం రఘు రామ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఆయనను ఆదరించి ఎంపీగా గెలిపించారని జిల్లా అభివృద్ధి కోసం వారు పాటుపడుతున్నారని, ఆయనను ఆదరించిన ప్రజలను ఆయన ఎన్నడూ మర్చిపోడని ప్రజల పక్షాన నిలబడే గొప్ప మహెూన్నత వ్యక్తిని కొనియాడారు. మన మంత్రివర్యులు



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధి చేయటంలో ముందుంటామని అన్నారు. తనను నమ్ముకున్న తనవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా కల్పించే గొప్ప నాయకుడు ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి, యూత్ నాయకులు యాస శ్రీకాంత్,నోటి కృష్ణారెడ్డి ,మట్టా రామకృష్ణ, బానోత్ లాల్ సింగ్,ఉబ్బన రాంబాబు,తోట సుబ్బారావు,చందునాయక్,బొల్లం ఉపేంద్ర, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన సి ఎస్ ఐ. చర్చి... ప్రారంభోత్సవం..



**- ముఖ్యఅతిథిగా.. డోర్నకల్ బిషప్.కే పద్మారావు**



చర్ల ఫిబ్రవరి 19 (నిజం న్యూస్ )చర్ల మండలం లోని కలివేరు గ్రామంలో సీఎస్ఐ పౌలు చర్చి నిర్మాణం శంకుస్థాపనతేగడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ ఐ జోషఫ్ చర్చిని.లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ కల్వరి చర్చిని. డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ రైట్. రెవ రెండ్ డాక్టర్ కె పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. సి ఎస్ ఐ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చర్ల పాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రెవరెండ్ ఎల్. జెర్మియా. వేంసూరు రెవరెండ్ నిట్టసుధాకర్ తేగడ, చర్ల ఫాస్ట్రేట్ కమిటీ కార్యదర్శులు టి. అజయ్, ప్రభుదాస్, కోశాధికారులు, దొడ్డా. జేమ్స్ స్టోన్, నిట్ట రాజు. సి ఎస్ ఐ సంఘం మహిళలు. పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం...

**- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి కుట్టు మిషన్ల పంపిణీ...**

భద్రాచలం ఫిబ్రవరి 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది చేయూతని పొందుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతోభద్రాచలంపట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ ఆయుర్వేదిక వైద్య నిపుణులు కే ఎం ఎల్ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం బూర్గంపాడు పరిసర ప్రాంతాలలో ఆరో ప్లాంట్లను నిర్మించడం వంటి ఎన్నో అద్భుతమైన సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భద్రాచలం లో విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలతో పనిలేకుండా స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చి అనేక రూపాలలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు నిత్యవసర వస్తువులను అందించటం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కూడా ఉండేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి రోటరీ క్లబ్ చేయూతని అందిస్తుందని అందులో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళలు రోటరీ క్లబ్ బంధించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయంగా తమ కాలపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ గోదారి వరదల సందర్భంగా ఏజెన్సీ వ్యాప్తంగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమం నిర్వహించేందుకు రోటరీ క్లబ్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.అనంతరం రోటరీ క్లబ్ రివర్



సైడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఫాస్ట్ ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భద్రాచలం సెక్రటరీ ధనకొండ రాఘవయ్య ధనకొండ ప్రసన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ భీమవరపు వెంక రెడ్డి బొమ్మతుల రాజీవ్ అరికెల తిరుపతిరావు రోటర్ క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బండారి పద్మ దశదినకర్మ లో కార్పొరేటర్ బన్నాల




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 ( నిజం చెబుతాం చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఈనాడు ఎడిటర్ డి యన్ ప్రసాద్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల మేళ..

**- విద్యార్థులు సృజనాత్మకతను కలిగి ఉండాలి.. ఎంఈఓ గడ్డం మంజుల...**

కరకగూడెం,ఫిబ్రవరి 19 (నిజం న్యూస్): కరకగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెం కాంప్లెక్స్ లో బాలమేల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి మంజుల పాల్గొని బాల మేళాను ప్రారంభించారు. కాంప్లెక్స్ లోనే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సామర్థ్యాలు తెలుగు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టులలో వారి ప్రతిభను టి ఎల్ ఎం వివిధ రూపాలలో ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థుల పర్ఫామెన్స్ లో కాంప్లెక్స్ లో పోలకమ్మ తోగు పాఠశాల విద్యార్థులు కు ఉత్తమ ప్రతిభ కనబరచడం తో బహుమతి అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలగా మోతే పాఠశాలను సెలెక్ట్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పనితీరును మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు గ్రేడ్లను ఇస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బాలమేల కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత ఏర్పడుతుందని వారు తయారు చేసిన వివిధ రూపాల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆమె అన్నారు. విద్యార్థి దశనుండే వారికి కొత్త పద్ధతిలో చదవడం రాయడం పరీక్షించడం నేర్పించాలని ఆమె కోరారు. ఈ బాల్ మేళాలో పాల్గొన్న విద్యార్థులకు మాట్రిక్ బాక్స్ ప్రతి విద్యార్థికి బహుమతి అందించడం జరిగింది. బాల్ మేళాలో భాగంగా ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ రిసోర్స్ పర్సన్ కీర్తి వర్ధన్ టీం లీడర్ గా వ్యవహరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను పరిశీలన చేసి పాఠశాల విద్యార్థుల కు గ్రేడ్ పాయింట్లు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రెటరీ రవీందర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి రఘుబాబు శ్రీనివాసరావు, హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, సి.ఆర్.పి జయబాబు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

## -బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్



ఫిబ్రవరి 19(నిజం న్యూస్)నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు,కో కన్వీనర్ ఐనవోలు పవన్లు డిమాండ్ చేశారు.మండలంలో మిర్చి సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.చేతికందిన పంట తెగుల్లు,తామర పువ్వు నల్లి రావడంతో తీవ్రంగా నష్టపోయరన్నారు.లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు పంట దిగుబడి లేక, సరైన ధర లేక మానసికంగా కృంగిపోతున్నారని అన్నారు.ఎకరానికి 3 నుండి 4 లక్షల వరకు పెట్టుబడి పెడితే 10 నుండి 15 క్వింటాలు కూడా పండ లేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతు పంటలను సర్వే చేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.దళారుల వ్యవస్థను పారదోలి క్వింటాకి 20 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వమే ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామపంచాయతీ ఈవో నీ సస్పెండ్ చేయాలి

## - మాజీ ఎంపీటీసీ చేగోండి శ్రీనివాసరావు డిమాండ్.



భద్రాచలం ఫిబ్రవరి 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం భగవాన్దాస్ కాలనీలోని గత కొన్ని రోజులుగా కాలువ పూడి ఇళ్లల్లో వాడుకున్న మురికి నీరు రోడ్లమీదకి వస్తుందని నీళ్లు నిలువ ఉండటం వల్ల దుర్వాసన వెదజల్లుతున్నాయని మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఓ ప్రకటన ఆయన విడుదల చేస్తూ.. భగవాన్ దాస్ కాలనీలోని మురికి కాలువల పూడికను తీయడం పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాసరావు మర్చిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. కాలువలు నిల్వ ఉన్న దుర్వాసన వెదజల్లుతుందని దోమలు పెరిగి డెంగు మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు సంభవిస్తున్నాయనిఒక మాజీ ప్రజాప్రతినిధిగా ఈవో దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆయన పేర్కొన్నారు. ఒక మాజీ ఎంపీటీసీ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని ఇక సామాన్య ప్రజల సమస్యలు ఏం పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. వేలాది రూపాయలు ఇంటి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని కానీ ఎక్కడ సమస్య అక్కడ నే ఉంటుందని చెత్తాచెదారం తీసే పరిస్థితి లేదని ఆయన మండిపడ్డారు . ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అంగు ఆర్భాటాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు . ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాసరావును వెంటనే బదిలీ చేయాలని భద్రాచలం పట్టణానికి పనిచేసే అధికారిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అధిక సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి19(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ మీటింగ్ హాల్లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ,మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ,రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు ,బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

### నేటి తరానికి మార్గదర్శి చత్రపతి శివాజీ - న్యాయ సేవాధికార కార్యదర్శి భానుమతి...

స్వరాజ్యానికి ప్రతిరూపం, హిందూ రాష్ట్రానికి ప్రేరణ ,నేటి తరానికి మార్గదర్శి చత్రపతి శివాజీ మహారాజ్ అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగ కొత్తగూడెం బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మొఘల్ సామ్రాజ్యం నుండి దేశాన్ని కాపాడిన శివాజీ మహారాజ్ జీవిత కథ ప్రతి భారతీయునికి ప్రేరణ మార్గదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు ఎమ్మెస్సార్ రవిచంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి యాగం ప్రచారంలో భాగంగా గుండాల కాలనీలో విస్తృత ప్రచారం

భద్రాచలం ఫిబ్రవరి 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.అల్లూరి జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలోని మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారంఅష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ గుండాల కాలనీలో స్థానిక సెంటర్లో గల ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో స్థానికులతో, లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని స్థానికులకు సూచించడం జరిగింది. అంతేకాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండి రాము ఉప సర్పంచ్ తోట శశికుమార్, గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు,( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) ముదునూరి జగన్నాథ రాజ్, రాసాల నరసింహారావు, ఎడ్ల సత్యనారాయణ, గంపల హరినాథ్, రాసాల రాంబాబు, ఏసు పాక వెంకటేశ్వర్లు, ఎర్ర గొర్ల నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 64 కేజీల గంజాయి పట్టివేత..

## - టాటా సఫారీ స్వాధీనం..
## - అదుపులోకి తీసుకున్న కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మరియు ఎక్సైజ్ పోలీసులు...





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు ప్రెస్ మీట్ లో నిర్వహించగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరమ్ చంద్ మాట్లాడుతూ ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి బెంగళూరు కు టాటా సఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మరియు మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ టీమ్స్ మణుగూరు లోని రథంగుట్ట అర్బన్ పార్క్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చినటువంటి టాటా సఫారీ కారును తనిఖీ నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తూకం వేయగా 64 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరచుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న వాటి విలువ కలిపి రూ. 19.10 లక్షలు గా ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరమ్ చంద్ తెలిపారు.అరెస్టు కాబడిన వ్యక్తి కేరళ కు చెందిన మహ్మద్ జమీర్ గా ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు గంజాయి పట్టుకున్నటువంటి టీమును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య అభినందించారు.

# చత్రపతి శివాజీ ఘన నివాళులు

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఫిబ్రవరి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భవాని దేవి భక్తుడు భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వారని మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నారని చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు మహిళ మండల అధ్యక్షులు సౌజన్య మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గృహ,వాణిజ్య అవసరాలకు నిరంతర విద్యుత్ అందించాలి

## - ఎరువుల కొరత లేకుండా చూడాలి..
## - అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి19(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ సరఫరా నిరంతరంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన ,రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు మరియు మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ప్రజల గృహ ,వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులో కు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తాసిల్దారులు ,మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో డేల చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు, తాసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలి అన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల ,జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు.

### త్రాగునీటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి..

జిల్లాలో త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందని కలెక్టర్ అన్నారు. త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు ,పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో త్రాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకులను ప్రతినెల రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు ఘనంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేతిపంపులు ఎక్కడైతే రిపేరు ఉన్నాయో గుర్తించి వాటిని రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.




### ఎన్నికల నియమావళి అనంతరం కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ల స్థాపన కొరకు స్థల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం ,భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# బండారి ఫ్యామిలీ దశదినకర్మలో (టిఆర్ఎస్) నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్న వెంకట్ రెడ్డి సతీమణి బండారి పద్మ బుధవారము సీరియల్ లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగింది కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ గడ్డం ప్రసాద్, నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు